# దేవాలయధర్మ కర్తల మండలి నియామాలకు షెడ్యూల్ విడుదల

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండలంలోని సిరిపురం,కోదండ రామస్వామి,శ్రీరంగ నాయకస్వామి దేవాలయాల ధర్మకర్తల మండలి నియామాకాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు మండల ఇంచార్జీ కార్యనిర్వాహణధికారి టివి చలపతి తెలిపారు.మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ధర్మకర్తల మండలి నియామకాలకు శ్రీయుత ఉప కమీషనర్ దేవాదాయ ధర్మదాయ శాఖహైద్రాబాద్ వారి చే నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకొనుటకు 20 రోజుల లోపు సహాయ కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ కార్యాలయం లో ధరఖాస్తులు సమర్పించాలని కోరారు.

www.suryaa.com
సూర్య 17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 14, మార్చి 2024 పేజీలు - 8

# నారసింహుడు మత్స్యావతారంలో భక్తులకు దర్శనం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మత్స్యావతారంలో ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు లక్ష్మీసమేత నారసింహుడు. సోమకాసురుడు అనే రాక్షసుడు వేదాలను అపహరించి సప్తసముద్రాల అడుగున దాగి ఉన్నప్పుడు లోకరక్షనార్ధం శ్రీ మహావిష్ణువు మత్స్యవతారం దాల్చి వేదం పరిరక్షణ శిష్ట పరిరక్షణ చేశాడు నృసింహుడు. మొదట దాదాపు రెండు గంటలపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన పురోహితులు అనంతరం వేదపారాయణాలు, వేదపండితుల చేత మహెూత్సవాన్ని కన్నుల పండువగా, వీనుల విందుగా జరిపించారు. అనంతరం స్వామివారిని మత్స్యావతారంలో అలంకరించి ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. ఈ మహోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 15,30,315.

# మద్యానికి బానిసై భార్యను హత్యచేసిన భర్తకు జీవిత ఖైదు, జరిమాన

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో

మద్యానికి బానిసై భార్యను హత్య చేసిన కేసులో భర్తకు ఫ్యామిలీ కోర్టు కమ్ థర్డ్ అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి నల్గొండ దుర్గా ప్రసాద్ ఐపీసీ సెక్షన్ 302 ప్రకారం జీవిత ఖైదు, 5000 రూపాయల జరిమాన చెల్లించడంలో విఫలమైతే 06 నెలల పాటు సాధారణ జైలు శిక్ష విధించటం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటణలో తెలిపారు. వివరాళ్లోకి వెళ్తే కొండమల్లపల్లి మండలం హర్యతండాకి చెందిన నేనావత్ తౌర్య రెండవ కూతురు విజయను పెద్దవూర మండలం చింతపల్లి తండాకు చెందిన జఠావత్ శ్రీనుకి 2009 సంవత్సరంలో వివాహం జరుపగా వీరికి వివాహ జీవితం కొంతకాలం సాఫీగా జరిగి ఒక కుమారుడు కలిగాడు. అనంతరం జటావత్ శ్రీను మద్యానికి బానిసై భార్యతో గొడవ పడుతుండేవాడు. బరించలేని బార్య తల్లి ఇంటికి చేరింది. ఈ క్రమంలో కక్ష పెంచుకున్న శ్రీను 31-102021 రోజున హర్య తండాలో వ్యవసాయ క్షేత్రం వద్ద పనికి వెళ్లిన విజయన భర్త విచక్షణ రహితంగా పదునైన ఆయుధంలో నరికి చంపాడు. తేది 1-11-2021 నాడు తండ్రి ఫిర్యాదు చేయగా నేడు విచారణ అనంతరం అతనికి జీవిత ఖైదు విధించడం జరిగింది. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసిన నిందితునికి శిక్ష పడే విధంగా అప్పటి ఇన్విస్టిగేషన్ ఆఫీసర్స్ వై. రవీందర్, జి. జవహర్‌లాల్, అడిషనల్ పిపి . సీఐ రవీందర్ కొండమల్లెపల్లి, ప్రస్తుత సిఐ ధనుంజయ, తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

– ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య

8లో

# ప్రతి ఎకరాకు నీరందించే భాధ్యత ప్రభుత్వానిదే

## 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పేదల బతుకుల్లో వెలుగులు

## రూ.500కే గ్యాస్ అందించి మహిళలకు అండగా నిలబడ్డాం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## మంత్రి ఉత్తమ్‌తో కలిసి రూ.53 కోట్ల పనులకు శంకుస్థాపనలు







కోదాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరందించే భాధ్యత ప్రభుత్వానిదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో ఎత్తిపోతల పథకంతో పాటు శాంతినగర్ ఎత్తిపోతల పథకం, రూ.53 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి ఉత్తమ్ దంపతులు ఎన్నికల ముందు 50 వేల మెజార్టీతో గెలుస్తామని సవాల్ చేసి అనుకున్న విధంగా గెలవడం చాలా గొప్ప విషయమన్నారు. ఎన్నికల్లో గెలిచిన క్షణం నుంచే మంత్రి ఉత్తమ్ దంపతులు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టారన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించడంతో పేదల బతుకుల్లో వెలుగులు నిండాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలే అన్ని ప్రశ్నలకు సమాధానమన్నారు.

**పేదలందరికీ రేషన్ కార్డులందిస్తాం, మంత్రి ఉత్తమ్**

రాష్ట్రంలోని అర్హులైన పేదలకు రేషన్ కార్డులందిస్తామని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులఊబిలోకి నెట్టిందన్నారు. ఈ ఎత్తిపోతల పథకాల ద్వారా రెడ్లకుంట, కాపుగల్లు, నల్లబండగూడెం, శాంతినగర్, గోండ్రియాల, బొజ్జగూడెంతండ, మొగలాయికోట, తిరుఅన్నారం, లక్కారం, తమ్మరబండపాలెం, చిమిర్యాల, కొత్తగూడెం గ్రామాలకు సాగు నీరు అందుతుందన్నారు. కలెక్టర్ వెంకట్రావు, ఆర్డీఓ సూర్యనారాయణ, ఎమ్మెల్యే పద్మావతి, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, లక్ష్మీనారాయణరెడ్డి, పాండురంగారావు, ఎర్నేని బాబు, రామారావు, పార సీతయ్య, ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, మాజీ సర్పంచ్ సాదినేని లీల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, రేపూరి వెంకటాచారి, వంగవేటి రామారావు, పార సీతయ్య, గంగవరపు లక్ష్మణరావు, కనగాల నాగేశ్వరరావు, మల్లెల ప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం ప్రాణాంతకం

## యువత మత్తు పదార్ధాలకు అలవాటు పడి జీవితాలు బుగ్గి చేసుకోవద్దు

## ఎస్ఐ అజయ్ కుమార్

నడిగూడేం, మేజర్‌న్యూస్ : యువత మత్తు పదార్ధాలకు అలవాటు పడి జీవితాలు బుగ్గి చేసుకోవద్దని నడిగూడేం ఎస్ఐ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నడిగూడేం మండల కేంద్రంలో డ్రగ్స్ గంజాయి నిర్ములన పై స్థానిక యువత కు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. మత్తు పదార్ధాలు ప్రాణంతకం అన్నారు. వీటికి అలవాటు పడి జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. గంజాయి తాగినా, విక్రయించినా కటిన చర్యలు తీసుకుంట మన్నారు. ఈ సంధర్భంగా డ్రగ్స్ నిర్మూలన పై ప్రచురించిన కర పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జగన్నాధం, పోలీస్ సిబ్బంది వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# రెవెన్యూ వారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## తహిసిల్దార్ యాదయ్య



చింతపల్లి, మేజర్‌న్యూస్ : 14, 15, 16 తేదీలలో గ్రామాలలో పర్యటిస్తునట్లు చింతపల్లి తహిసిల్దార్ బి.యాదయ్య తెలిపారు. మండలంలోని 10 గ్రామాలలో 146 అప్లికేషన్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. వింజమూరు 44, కురుమ పెల్లి 12, తక్కలపల్లి 9, చింతపల్లి 16, మల్లారెడ్డిపల్లి 21, హుమంతల పెల్లి 14, నర్శలపల్లి 14, గడియ గౌరారం 8, తేదేడు 8 వచ్చినట్లు ఎమ్మార్వో తెలిపారు. ఆయా గ్రామాలలో 14, 15, 16 తేదీలలో తహిసిల్దార్ బి .యాదయ్య, సర్వేర్ బి.రతన్ లాల్ పర్యటించి సమస్యలు పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఆయా గ్రామాల్లో వచ్చిన అప్లికేషన్లను పరిశీలించ డానికి వచ్చినప్పుడు సంబంధించిన రైతులు ఉండాలని వారు సూచించారు.

# ఘనంగా మొల్లమాంబ జయంతి



నేరేడుచర్ల మేజర్ న్యూస్: నేరుడుచర్ల రామాయణ కావ్య రచయిత మొల్లమాంబ 584 జయంతిని నేరుడుచర్లలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి నిరుపేదలకు అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సభ్యులు సిరికొండ ప్రేమ్ కుమార్, సుధాకర్, మహేష్ , శ్రీను, రామకృష్ణ, సత్యనారాయణ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా వంగూరు రాఖీ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి గారి సమక్షంలో వంగూరు రాఖి బీజేపీ యువమోర్చ జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం ఘనంగా నల్గొండ జిల్లా కార్యాలయంలో జరిగింది. పట్టణంలోని స్థానిక సాగర్ రోడ్డు నుండి భారీ బైక్ ర్యాలీ బీజేపీ ఆఫీస్ వరకు నిర్వహించి, అనంతరం బీజేపీ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేసి పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అనంతపురం ఈ ప్రమాణస్వీకార సమావేశంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ మాట్లాడుతూ బీజేపీ పార్టీ అధిష్టానం నాలాంటి యువకుడికి అవకాశం కల్పించడం చాలా సంతోషకరం. ఈ నామీద ఏంతో నమ్మకంతో నాకు అప్పాజెప్పిన బాధ్యతను సక్రమంగా వినియోగించి జిల్లా అంతట పార్టీ విస్తరణకు కృషి చేస్తానని అదే విధంగా రాష్ట్ర నాయకుల జిల్లా నాయకుల యొక్క సలహా సూచనలుతో రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్‌లో భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తామని తెలియజేస్తూ, జిల్లాస్థాయి నుండి బూత్ స్థాయి వరకు బీజేపీ పార్టీ తో పాటు యువమోర్చ కమిటీలను వేసి బీజేపీ విస్తీర్ణ చేస్తానని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలకు అదేవిధంగా తోటి కార్యకర్తలకు అందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక మునికుమార్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు భవాన ఋషి, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, బోగరి అనిల్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాలాజీ, పెండ్యాల ప్రదీప్ ,ఒలికి హరీష్, ఏపూరి దయాకర్, ఓట్టికోటి దుర్గ, రామకృష్ణ, రవి, రాఘవ, సునీల్ నాయక్, ఒలికి వెంకట్, శ్రీహరి, గోపి, లింగరాజు, రవీందర్, నేరెళ్ల అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసంలో హోటళ్లు, దుకాణాలు 24 గంటల పాటు తెరిచి ఉండేలా అనుమతించాలని పోలీస్ సూపరింటెండెంట్‌కు విజప్తి



నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ : డాక్టర్ ఎ.ఎ. ఖాన్ మెంబర్ శాంతి కమిటీ నేతృత్వంలోని పీస్ కమిటీ సభ్యులు , ప్రజా నాయకుల ప్రతినిధి బృందం ఎస్పీ చందనా దీప్తికి 2024 మార్చి నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసంలో దుకాణాలు, హోటళ్లు, ఫుట్‌పాత్ చిన్న వ్యాపారాలను 24 గంటల పాటు తెరవడానికి అనుమతించాలని విజప్తి చేశారు. ఎస్పీ చందనా దీప్తి స్పందిస్తూ పవిత్ర రంజాన్ మాసంలో 24 గంటల పాటు హైదరాబాద్‌లో షాపులు, హోటళ్లు తెరిచేందుకు అనుమతిస్తే నల్గొండలో అనుమతిస్తామని శాంతి కమిటీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీకి ఎ.ఎ.ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం




చండూర్ మేజర్ న్యూస్: చండూర్ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో బుధవారం గృహజ్యోతి పథకం పేద ప్రజలందరికి అందేలా చేయాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ వెంకటమణి కరణ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకం కేవలం 25 శాతం మంది లబ్దిదారులకే వర్తించిందని, మిగతా పేద ప్రజలందరికీ, గృహజ్యోతి పథకంలో లబ్ది చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్క వార్డులో గృహజ్యోతికి కౌంటర్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీనివాసులు, తడకమల్ల శ్రీధర్, దూస గణేష్, ఇరిగి ఆంజనేయులు, చెరుపల్లి కృష్ణ, చిట్టిప్రోలు వెంకటేశం, గుండు శ్రీకాంత్, కటికం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోడులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

గరిడేపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని పొనుగోడు గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటికం జోగయ్య ఫౌండేషన్ చెర్మన్ కటికం వేణు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను చేపట్టినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృతజ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు, అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, యేడిపాల సత్యనారాయణ రెడ్డిచ నక్క మట్టయ్య, కోడి మల్లయ్య, ప్రశాంత్, షేక్ మస్తాన్, షేక్ సైదులు, షేక్ బాల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలి

## ఎఫ్ఎస్‌సిఎస్ డైరెక్టర్ కట్ట భిక్షం డిమాండ్



చండూర్ మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని గ్రామపంచాయితీ 10% భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై అధికారులు చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ క ట్ట భిక్షం అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెంచర్లలో ప్రభుత్వానికి ఇచ్చిన 10% భూములను తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న నలుగురు వ్యక్తులపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ డిఆర్‌వో రిజిస్టర్ పలు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి రిజిస్ట్రేషన్‌లపై మున్సిపాలిటీలో సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం కోరితే సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని విమర్శించారు. ఇకనైనా అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న అక్రమార్కులపై అధికారులు తగిన విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బొమ్మర బోయిన సైదులు, గంటకంపు అశోక్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల హామీలను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అన్ని కుల సంఘాలను గౌరవిస్తూ అన్ని కులాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు మందుల సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు గ్రామశాఖ అధ్యక్షులు భూత్ ఇంఛార్జులు, యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎస్ఐ జూకూరు సైదులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ జూకూరు సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాత్రి సమయాలలో అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక ట్రాక్టర్లను నడిపినట్లయితే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకొని ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, మల్లయ్య, విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా పోటీలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ ఖానం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రానించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్ఫోసిమేంట్ అడిషనల్ డైరెక్టర్ కోమలి మాట్లాడారు. పితృస్వామిక సమాజములో మహిళలకు ఎదురయ్యే సమస్యలనుప్రస్తావించి, వాటిని ఎదుర్కునే విధానాలను వివరించారు, ఈకార్యక్రమంలో సాధికారత సెల్ కన్వీనర్ డాక్టర్.సుంకర రమా దేవి, కె అనిత, రమాదేవి, ఇందిర, సరిత, శ్రీదేవి, అధ్యాపకులు అద్యపకేతరులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా తాటిపాముల శివకృష్ణ గౌడ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : బిజెపి జిల్లా కార్యదర్శిగా మండంలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తాటిపాముల శివకృష్ణగౌడ్‌ను నియమిస్తు, బిజెపిపార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ బుధవారం నియామక పత్రమును అందజేశారు. తాటిపాముల శివ కృష్ణ గౌడ్ రామన్నపేట మండల అధ్యక్ష పదవితోపాటు, పార్టీలో పలు బాధ్యతలను నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపాముల శివకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర జిల్లా మండల నాయకులకు, తాటిపాముల శివకృష్ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరకంటి మొగులయ్య, మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, ముగ్గు నర్సింహ్మ పాల్గొన్నారు.



# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పై హర్షం

## జెల్లా వెంకటేశం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : పద్మశాలీల సంక్షేమం, అభివృద్ధికై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత సంక్షేమం, అభివృద్ధి కోసం గత ప్రభుత్వాలకు అనేక విన్నపాలు చేసిన పట్టించుకోలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దిరోజుల్లోనే గొప్ప నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, ఆయన అన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పని చేస్తుందనే విశ్వాసాన్ని, ఆయన వ్యక్తం చేశారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు, జెల్లా వెంకటేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రచ్చ యాదగిరి, కైరంకొండ నాగభూషణం, దొంత నాగరాజు, మహేశ్వరం అశోక్, సూరపల్లి యాదగిరి, కైరంకొండ నందకుమార్, సంగిశెట్టి నారాయణ, చంద్రమోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన కూనూరు సాయి కుమార్ గౌడ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తుల మల్లేశం గౌడ్ కుమారుడు హరికృష్ణ, శిల్పల వివాహం కమ్మాగూడెం ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూనూరు శ్రీనివాస్, కూనూరు రాజు, కూనూరు అంజి, బత్తుల సుదర్శన్ పాల్గొన్నారు.

# స్వపరిపాలన దినోత్సవం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్‌గా మేకల సహస్ర అడిషనల్ కలెక్టర్‌గా జినుకల గాయత్రీ జాయింట్ కలెక్టర్‌గా నకిరేకంటి అమరేందర్ జిల్లా విద్యాధికారీగా ఇండ్ల మేనక మండల విద్యాదికారిగా సండ్ల నిహారిక ప్రధానోపాధ్యాయులు గా గుని డేవిడ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినదిస్తూ వారికి భాహుమతులు అందజేశారు. ఈ కార్యకమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బొమ్మగోని లక్ష్మయ్య బోయ రాములు ఇడేం రాజబాబు గంజి వెంకటగిరి అంగన్వాడీ టీచర్ కే.జ్ఞానేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



నేరేడుచర్ల మేజర్ న్యూస్ ః నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో అనుమానాస్పద మృతి చోటుచేసుకుంది. నేరుడుచర్లలో టీ స్టాల్ నడిపే అర్రూరి శ్రీను (35) స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న పొలాల్లో మృతదేహంగా కనిపించారు. మృతదేహాన్ని చూసిన కొందరు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు సోదరుడు నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదే మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ దర్యాప్తు చేస్తున్నారు.

# కెఎన్‌బీ అకాడమీ ఏర్పాటు అభినందనీయం

## మునిసిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంత నిరుద్యోగుల కోసం కెఎన్‌బీ అకాడమీ ఏర్పాటు అభినందనీయమని మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. పేద, మధ్యతరగతి నిరుద్యోగులు ఉద్యోగ పరీక్షల శిక్షణ కోసం దూరప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా అకాడమీ ఏర్పాటుచేయడం హర్షణీయమన్నారు. నిర్వాహకులు కుడుముల సాయి పవన్ మాట్లాడుతూ తమ అకాడమీ శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులంతా కలిసి మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీలను ఘనంగా సన్మానించారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైశ్య కార్పోరేషన్ ప్రకటించిన సందర్భంగా చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం బస్టాండ్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు పాలడుగు వెంకటేష్ గుప్తా, 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, వ్యాపారవేత్త మంచిగంటి భాస్కర్ గుప్త, సత్తయ్య, నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, విజయ, సూర్యనారాయణ, టి. వెంకటేశ్వర్లు, కనకయ్య, కేథరీనాథ్, ఈశ్వర్, భాస్కర్, లక్ష్మీ నారాయణ, సంతోష్ కుమార్, అంజయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

సూర్య



# బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్‌: నేటి సమాజంలో బాలికలపై పెరుగుతున్న నేరాల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని వారి భద్రత మరియు, రక్షణ నిర్ధారించడానికి పాఠశాలల్లో వారికి ఆత్మరక్షణ శిక్షణ అందించడం చాలా ముఖ్యం. ఆత్మరక్షణ శిక్షణ అనేది ఒక జీవిత నైపుణ్యం, ఇది అమ్మాయిలకు తమ పరిసరాల గురించి మరింత అవగాహన కలిగి ఉండటానికి, ఏ సమయంలోనైనా ఊహించని హఠాత్తుగా అనుకొని సంఘటనలు జరిగితే ఎదుర్కోవడం కొరకు సిద్ధంగా ఉండటానికి సహాయపడుతుంది. ఆత్మరక్షణ శిక్షణ ద్వారా బాలికలు మానసికంగా, మేధోపరంగా, శారీరకంగా ధృడంగా మారడానికి, ఆపద సమయంలో తమను తాము రక్షించుకోవడానికి  వివిధ అంశాలలో శిక్షణ నేర్పిస్తారు. సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ టెక్నిక్‌లు బాలికలలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. పాఠశాలల్లో డ్రాప్ అవుట్ రేటును తగ్గించడంలో సహాయపడతాయి. పిఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అభ్యసిస్తున్న బాలికలకు మూడు నెలల పాటు ఆత్మరక్షణ శిక్షణ అందించబడుతుంది. ఈ పథకం ప్రత్యేకంగా బాలికల కోసం ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న, విజయలక్ష్మి, కృష్ణయ్య సునీతీ, అటెండర్ ఏసు పాల్గొన్నారు.

# విద్యార్థులు భయం వీడి పరీక్షలకు సిద్ధం కావాలి




మోత్కూర్ మేజర్ న్యూస్‌: విద్యార్థులు భయం వీడి పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయులు పరీక్ష హాల్‌లో విద్యార్థులను ఒత్తిడికి గురు చేయొద్దని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అంకితభావంతో, లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా, మంచిగా వ్రాసి తమ ఉపాధ్యాయులు, తల్లి దండ్రులకు, ఊరికి పేరు తెచ్చే విధంగా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు యాదగిరి రెడ్డి, రిటైర్డ్ ఎంఈవో యాదిరెడ్డి, డాక్టర్ జి లక్ష్మి నర్సింహ్మారెడ్డి, మున్సినల్ కమీషనర్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ రెడ్డి, భాస్కరాచారి, వివిధ పార్టీల నాయకులు సోమిరెడ్డి, అవిలిమల్లు, రామచంద్రు గౌడ్, బొల్లు యాదగిరి, పి. మల్లేష్, కె. వెంకన్న, పి. శ్రీనివాస్ రెడ్డితో పాటు కౌన్సిలర్లు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# పెరిక కుల బోర్డు ఏర్పాటు చేసిన సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## కోటసుధాకర్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి క్యాబినెట్‌లో ఆమోదం పొందడానికి కృషిచేసిన, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రబాకర్ దూదిల్ల శ్రీధర్ బాబులకు, యాదాద్రి భువనగిరి జిల్లా పెరిక కుల అధికార ప్రతినిధి కోట సుధాకర్ జిల్లాలోని పెరిక కులస్తు"ల అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన ఏ ఒక్కరు మా గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఈ కార్పొరేషన్ మా చిరకాల కోరిక అని ఆయన అన్నారు. ఈ బోర్డు ద్వార మా అందరిలో ఆత్మవిశ్వాసంతో ఎంతో ఉన్నత స్థనాలకు చేరుకుంటామని అన్నారు. మా పెరిక కులస్తులం అందరం కలిసి రాబోయే యంపి, స్థానిక ఎలక్షన్‌లల్లో కాంగ్రెస్ పార్టీ ఆభ్యర్థులను గెలిపించాడానికీ మావంతు సహాయ సహకారాన్ని అందిస్తామని, కోట సుధాకర్ అన్నారు.

# కాంగ్రెస్ వర్కింగ్ కమిటి మండల అధ్యక్షుడిగా సురేష్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలకేంద్రానికి చెందిన దేవరాయ సురేష్ నేషనల్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటి మండల అధ్యక్షుడిగా నియమితులైన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు కట్కూరి సందీప్ దేవరాయ సురేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృజ్ఞతలు తెలియజేశారు.

# అనాధ వృద్ధుడిని చేరదీసిన సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట బస్టాండ్‌లో గత కొన్ని రోజులుగా నివసిస్తున్న అనాధ వృద్ధుడిని చేరదీసిన సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమం. బుధ వారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కొత్త బస్టాండ్‌లో గత 15 రోజులుగా దీనస్థితిలో జీవిస్తున్న ఒక 65 ఏళ్ల తాతను స్థానికులు రాయగిరి (యాదాద్రి)లో గల సహృదయ అనాధ, వృద్ధాశ్రమానికి సమాచారం ఇవ్వగా వారు యాదగిరిగుట్ట బస్టాపుకు చేరుకొని దీనస్థితిలో ఉన్న తాత యొక్క వివరాలు తెలు సుకొని ఆశ్రమానికి తరలించి ఆశ్రమంలో వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమం యొక్క సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. మీ చుట్టూ పరిసర ప్రాంతాలలో గాని బస్టాపుల్లో గానీ, రైల్వే స్టేషన్‌లో గాని ఎవరైనా మతిస్థిమితం లేని వారు గాని, అనాధ వృద్ధులు గాని కనిపిస్తే మా "సహృదయ అనాధ వృద్ధాశ్రమ హెల్ప్ లైన్ నెంబర్ 7330999899కు సంప్ర దించి సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము.

# 13వ వార్డు నీలం శరత్ పాశం భాస్కర్ సమక్షంలో బిజెపిలో చేరిక

భువనగిరి మేజర్‌న్యూస్‌:భువనగిరి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన నీలం శరత్ బీఆర్ఎస్ నుండి తిరిగి తన సోంత పార్టీ అయిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సమక్షంలో చేరారు. ఇతను వార్డు కౌన్సిలర్ జనగాం కవిత నర్సింహ చారి ఆద్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమములో మొగులయ్య,బొమ్మ మదన్మోహన్, దేవరకొండ క్రాంతి, మంద నరేష్ పాల్గోన్నారు.



# సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం



నేరేడుచర్ల మేజర్ న్యూస్‌: రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం నేరేడుచర్లలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలా భిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్ రావు, పాల్వాయి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, పోలా విశ్వనాథం, కందిబండ శ్రీనివాసరావు, గొల్ల సుధాకర్, గరిణె అరుణకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, గెల్లి లక్ష్మి నరసింహరావు, రాచకొండ రమేష్, సాయి శ్రీనివాస్, జెగిపి శ్రీనివాస్, అశోక్, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత పథకాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి

## - గుండు వెంకటనర్సు



మోత్కూర్  మేజర్‌న్యూస్‌:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న పథకాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా మండల పరిదిలోని పాలడుగు గ్రామములో చేనేత కార్మికుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గోని మాటలాడుతు ఇటివల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశాలి కార్పోరేషన్‌ను తాము స్వాగతిస్తూన్నామని,కాని చేనేత వృత్తిపై ఆదారిపడి జీవిస్తున్న నీరుపేద చేనేత కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతున్న చేనేత మిత్ర,చేనేతకు చేయూత,చేనేత బీమా వంటి పథకాలకు ప్రభుత్వం స్పష్టమైన హామీని ఇవ్వలని కోరారు. పెరిగిన నూలు ధరలు,రంగు ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని,గత ప్రభుత్వంలో చేనేత కార్మికులకు చేయూత పధంకం ద్వార నూలు కోనుగొళ్ళుపై 40శాతం సబ్సీడి నేరుగా కార్మికుల ఖాతాలలో జమ అయ్యేదని తెల్పారు. చేనేత మిత్ర పథకం ద్వార కార్మికుడు 1200 అనుబంధ కార్మికుడు 800 చోప్పున మొత్తం 2000 వేస్తే ప్రభుత్వం రెండిత్తలు అంటే 4000 జమ చేసేది అని తెల్పారు. మూడు సంవత్సరాల తరువా మొత్తం తీసుకునే వీలు కలదని తెల్పారు. చేనేత బీమా పథకం ద్వార 59 సంవత్సరాల లోపు చనిపోతే ఐదు లక్షల బీమా కలదని తెల్పారు. మరి ఇప్పుడు ఈ పథకాలకు గ్యారంటి ఉన్నదా అని అన్నారు. అందుకు స్పష్టమైన హామీ ఇవ్వగలరని తెల్పారు. ఈ కార్యక్రమములో నాయకులు జెల్ల నాందేవ్,చింతకింద సోమరాజు,లక్ష్మణ్,సత్యనారాయణ,వీరయ్య తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. బుధవారము పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తుక్కుగుడా విజయబెరి సభలో సోనియాగాంధీ చెప్పిన 6 గ్యారెంటిలలో ఒక్కొక్కటిగా గ్యారెంటిలు అమలు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్య శ్రీ పదిలక్షల వరకు పెంచడం జరిగిందని, 200 యూనిట్ల వరకు పేద వారికి ఉచిత కరెంటును అందిస్తున్నదని, పేద మహిళలకు గ్యాస్ సిలెండర్ 500 కె ఇవ్వనున్నట్లుగా, ఇల్లు లేని ప్రతి పెద వారికి ఇందిరమ్మ ఇల్లు త్వరలో నియోజక వర్గానికి 3500 ఇల్లులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తూన్నదని అన్నారు. మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, వచ్చే 5 ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిలను కోటిశ్వరురాలు చేసేందుకు మహిళ శక్తి పథకం ఏర్పాటుకు ప్రణాళికలను రూపొందిస్తున్నదని అన్నారు. త్వరలో అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. 16 బిసి వెనుక బడిన కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. గత ప్రభుత్వంలో నిధులు, విధులు లేకుండ పేరుకే కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం కార్పొరేషన్లకు విధులను, నిధులను ఏర్పాటు చేసి బీసీ కులాల అభ్యున్నతికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపినందుకు హర్షం తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన భారతీయ చేనేత సాంకేతిక శిక్షణ సంస్థ పోచంపల్లి కేంద్రంగా ఏర్పాటు చేయాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తామని తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి అత్యధిక సీట్లు గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల వ్యవధి ఇచ్చిన ఒక్క ఇల్లు ఇవ్వని వారు ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కుడికాల సృజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడవెరు వెంకటేష్, తడక గౌరీ శంకర్, అంకం పాండు, మంగళపల్లి రాజా రమేష్, సురపల్లి రాము, రుద్ర చందు, సీత కృష్ణ, అటిపాముల నగేష్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు అంజమ్మ, పట్టణయువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు అడేపు అరవింద్, అంబటి సాయి, నవీన్, కస్తూరి భాస్కర్ పాల్గొన్నారు.

# భువనగిరి బార్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకున్న ఎడమ ప్రవీణ్

భువనగిరి మేజర్‌న్యూస్ఃలా డిగ్రీ పూర్తి చేసిన కాంగ్రేస్ నాయకులు ఎడమ ప్రవీణ్ బుదవారం భువనగిరి బార్ అసోసియేషన్‌లో సభ్యత్వంను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమమునకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోని శుభాకాంక్షలు తెల్పారు. అనంతరం బార్ అసోసియేషన్ తరుపున ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమములో బార్ అధ్యక్షులు నాగారం అంజయ్య, ప్రదాన కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్‌రెడ్డి, ఏ.పీ.పీ గుండ్ల స్వామి, సభ్యులు విద్యాసాగర్, ఎండీ వసీం, వర్మ తదితరులు పాల్గోన్నారు.




# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో తుంగతుర్తి నుండి మనపురం ఎక్స్ రోడ్డు వరకు వెళ్లే రోడ్డు నుండి అంచనా విలువ 20.00కోట్ల వ్యయం తో కూడిన డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. వెలుగుపల్లి క్రాస్ రోడ్ లో ఆర్ అండ్ బి రోడ్డు శంకుస్థాపన, తదనంతరం తుంగతుర్తి లోనే రైతు సేవా సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించినారు. సాంఘిక సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల కళాశాలలో అదనపు గదులకు శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమములలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, ఎంపీపీ గుండు గాని కవిత రాములు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, కొండా రాజు రాంబాబు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న ఉడుత నరసింహ



భువనగిరి మేజర్‌న్యూస్ఃఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట చివరి దశలో నీరు అందక ఎండిపోతున్న వరి పంటను రైతులు చూసి తమను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీరుమున్నీరు అవుతున్నారు. వివరాలలోకి పోతే మండల పరిదిలోని వడపర్తి గ్రామములో రైతులు వేసి వరి పంట చివరి దశకు చేరుకున్న సందర్భంగా నీరు అందక ఎండి పోవడం చాలా భాదకరం అని సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ఎండిన పంటను పరిశీలించినారు. ఈ సందర్భంగా ఉడుత నరసింహ, మారగోని జంగయ్య పరిశీలించి మాటలాడుతు రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రేస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, సభ్యులు పాండాల మైసయ్య, అంజనేయులు, రైతులు వెంకటయ్య, కొండల్‌రెడ్డి, రాముడు, శంకరయ్య పాల్గోన్నారు.

# నేడే ఎమ్మెల్యే పలు గ్రామాలలో పర్యటనలు



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మండలంలోని పలుగ్రామాలలో వివిధ అభివృద్ది పనులను ప్రారంబిస్తారని చిక్క వెంకటేశ్ తెల్పారు. మధ్యాహ్నం 3గంటలకు అనంతారం, 3.30నిమిషాలకు తాజ్‌పూర్, 4గంటలకు బస్వాపురం, 4.30నిమిషాలకు ముస్త్యాలపల్లి, 5గంటలకు చందుపట్ల, 5.30నిమిషాలకు గౌస్‌నగర్, 6గంటలకు తుక్కాపురం, 6.30నిమిషాలకు నందనం, 7గంటలకు బొల్లెపల్లి గ్రామాలలో జరుగు అబివృద్ది పనులకు శంఖుస్దాపన చేస్తారని తెల్పారు. అందుకు నాయకులు, కార్యకర్తలు సకాలంలో హజర్ కావాలని కోరారు.

# మంత్రి ఉత్తమ్‌ను సన్మానించిన గంగవరపు లక్ష్మణ్‌రావు



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : మంత్రి ఉత్తమ్‌ను రెడ్లకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగవరపు లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంత్రి ఉత్తమ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎత్తిపోతల పథకం శంకుస్థాపన పట్ల హర్షం వ్యక్తం చేశారు. జీఎల్‌ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీపీ మెండుపై అవిశ్వాసానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

## ఏప్రిల్ 2 లోపు అవిశ్వాస మీటింగ్ నిర్వహించాలని ఆర్డీవోలకు ఆదేశాలు జారీ

## మెజార్టీ ఎంపిటిసిలు గండికోటకు జై కొడతారా....?



మర్రిగూడ మేజర్ న్యూస్ః ఎంపీపీలపై అవిశ్వాస తీర్మాణానికి హైకోర్టు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో తిరుగండ్లపల్లి ఎంపిటిసి సభ్యులు గండికోట రాజమణి హరికృష్ణ ఆధ్వర్యంలో మెజార్టీ ఎంపిటిసి సభ్యులు ఎంపీపీ మెండు మోహన్ రెడ్డిపై తిరుగుబాటు బావుట ఎగురవేసి అప్పటి దేవరకొండ ఆర్డీవోకు మెజార్టీ ఎంపీటిసి సభ్యులు సంతకాలు చేసి అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టగా దీనిపై స్టే కోరుతూ మర్రిగూడ ఎంపీపీ కోర్డు నుండి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారు. తదనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాఖలైన పిటిషన్లపై విచారణ చేసిన ధర్మాసనం నిన్న అన్ని పిటిషన్లను డిస్మిస్ చేయడం జరిగింది. కొత్తగా తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్ట నిబంధనలను రూపొందించలేదనదో, పాత చట్ట నిబంధనలను అనుసరించడం లేదని ఏదో ఒక కారణం చూపించి అవిశ్వాసాన్ని అడ్డుకొని మండల పరిషత్ అధ్యక్ష పదవుల్లో కొనసాగాలనుకోవడం సరికాదనీ హైకోర్టు స్పష్టం చేసింది. అందులో భాగంగా మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి వేసిన కేసు రిటి పిటిషన్ నెంబర్ 20302/2023 ను కొట్టివేస్తూ అవిశ్వాసం ఫాం నెంబర్ 5 నోటీసులు జారీ చేసి అవిశ్వాస తీర్మాణం ప్రక్రియను నిర్వహించాలని హైకోర్డు ఆర్డీవోను ఆదేశించింది. తిరుగండ్లపల్లి ఎంపిటిసి సభ్యుడు గండికోట రాజమణి హరికృష్ణ ఆధ్వర్యంలో మెజార్టీ ఎంపీటీసీలు వేసిన అవిశ్వాస తీర్మాణం నెగ్గుతుందా లేక వీగిపోతుందా అనే ఉత్కంఠకు ఏప్రిల్ 2న తెరపడనున్నట్లు తెలుస్తుంది. మెజారిటీ ఎంపిటిసి సభ్యులు గండికోట రాజమణి హరికృష్ణకు జై కొడతారా అనే ప్రశ్నలు మండల వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి.

# త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గోండ జిల్లా బ్యూరోః వేసవిలో నల్గొండ పట్టణంతో పాటు జిల్లా ప్రజలు తాగునీటికి ఇబ్బందుల పడకుండా ప్రణాళిక ప్రకారం అందరికి తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.

# సంపంగి గ్రూపు ఛైర్మన్ డాక్టర్ రమేశ్‌కు అరుదైన గౌరవం





హైదరాబాద్,మేజర్ న్యూస్: సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ డాక్టర్ రమేశ్ సంపంగి కి అరుదైన గౌరవం లభించింది. ఘనా దేశానికి చెందిన ప్రతిష్టాత్మక మైల్స్ లీడర్ షిప్ యూనివర్సిటీ తనకు పర్యావరణం,ప్రజాసేవ రంగాల్లో గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. ఆఫ్రికా దేశమైన ఘనా లోని యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన స్నాతకోత్సవంలో డాక్టర్ రమేశ్ తన డాక్టరేట్ ను అందుకున్నారు.ఇది నా జీవితంలోనే అత్యున్నత, అరుదైన పురస్కారంగా భావిస్తున్నట్లు డాక్టర్ రమేశ్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎన్నో దేశాల నుంచి అనేక పురస్కారాలు అందుకున్న ఆయన ఈ డాక్టరేట్ ను మాత్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నట్లు చెప్పారు. మైల్స్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న వారిలో మన దేశం నుంచి డాక్టర్ సంపంగి రమేశ్ 26వ వ్యక్తి కావడం విశేషం.ఆయన హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్, ప్రకృతి వ్యవసాయం, నిర్మాణం, బయో ఫార్మింగ్ రంగాల్లో సంచలనాలు సృష్టిస్తున్న సంపంగి గ్రూప్ ఛైర్మన్.ప్రకృతిని అమితంగా ప్రేమించే డాక్టర్ సంపంగి రమేశ్ రియల్ ఎస్టేట్ రంగాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా ఖర్జూరా పంటను హైదరాబాద్ లో పండించి విజయం సాధించారు. హైదరాబాద్ శివారు నారాయణ ఖేడ్ లోని 300 ఎకరాల వెంచర్ లో ఆర్గానిక్ ఖర్జూరా పండించి వాటిని అమ్మడం ద్వారా వచ్చిన లాభాల్ని వెంచర్ లో కొనుగోలుచేసిన వారికి అందజేయడం ఆయన ప్రత్యేకత. 1987లో వరంగల్ లో జన్మించిన డాక్టర్ రమేశ్ సంపంగి నిరుపేద కుటుంబం నుంచి వచ్చారు. చదువులో ఎప్పుడూ టాప్ లో ఉండేవాడు.అయితే తన 15వ ఏట తండ్రి చనిపోవడంతో కుటుంబ భారాన్ని తానే మోయాల్సి వచ్చింది..చేతిలో 150 రూపాయలతో వరంగల్ నుంచి హైదరాబాద్ చేరుకున్న రమేశ్ ఈ రోజు ఈ స్థితికి చేరుకోవడానికి పడ్డ కష్టం అనితర సాధ్యం.నిర్మాణాల పర్యవేక్షణ మొదలు బ్యాంకింక్.రియల్ ఎస్టేట్ ఇలా ఎన్నో రంగాల్లో పని చేశారు.రెండు దశాబ్దాల అపార అనుభవం గడించాక లక్ష్మణుడులాంటి తమ్ముడు సురేష్ సంపంగితో కలిసి ఈ సంపంగి గ్రూపును ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి మళ్లీ వెనుతిరిగి చూడలేదు.నాలుగేళ్లలోనే ప్రపంచవ్యాప్తంగా సంపంగి గ్రూపు కార్యాలయాలు ఏర్పాటు చేయగలిగారు.వ్యాపారంలో అద్భుతాలు చేస్తూనే తాను ఎదిగివచ్చిన తీరును మరిచిపోలేదు.. చదువు కోసం నిరుపేద విద్యార్థులకు ఎంతైనా సాయం చేస్తారు..ఉద్యోగుల్ని సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు..వారి కష్టసుఖాల్లో తోడూ నీడగా ఉంటారు..చిన్నప్పటి నుంచి వ్యవసాయం అంటేఉన్న ఇష్టం తో ఇలా రియల్ ఎస్టేట్ ను ఆర్గానిక్ వ్యవసాయాన్ని కలిపి కొత్త ఒరవడిని సృష్టించారు డాక్టర్ రమేశ్ సంపంగి..ఖర్జూరా అంటేనే సౌదీ అరేబియా.. ప్రపంచం మొత్తానికి సౌదీ నుంచే ఖర్జూరా ఎగుమతి చేస్తారు..కానీ మొదటి సారి ఆర్గానిక్ ఖర్జూరా హైదరాబాద్ లో పండించి దాన్ని సౌదీకి ఎగుమతి చేసిన ఘనత మాత్రం డాక్టర్ సంపంగి రమేశ్ దే.. అందుకే ఆయనకు ఎన్నో పురస్కారాలు వచ్చి వరించాయి.. గోవా ప్రభుత్వం మహాత్మాగాంధీ సేవా పురస్కారాన్ని అందించింది. ఇంటర్నేషనల్ బిజినెస్ ఐకాన్ అవార్డు.కాన్ స్టిట్యూషన్ క్లబ్ నేషనల్ అచీవర్స్ అవార్డు, శ్రీలంక ప్రభుత్వం నుంచి ఇండో శ్రీలంకన్ ఫ్రెండ్షిప్ అవార్డు ఆయనకు వచ్చిన పురస్కారాల్లో కొన్ని మెచ్చు తునకలు మాత్రమే.నిజాయితీ, మానవీయ కోణం లేని సంపాదన తనకు అవసరం లేదు అంటారు డాక్టర్ సంపంగి రమేశ్,అందుకే ఆయనకు ఇలాంటి ఎన్నో పురస్కారాలు,అవార్డులు..రివార్డులు వచ్చి వరిస్తాయి.

# ఒకే వ్యక్తి కిడ్నీలో 418 రాళ్లు..!

**-కిడ్నీ పనితీరు 27% మాత్రమే**

**-మినిమల్లీ ఇన్వేజివ్ శస్త్రచికిత్సతో తొలగింపు,**

**-నగరంలోని ఏఐఎన్‌యూ ఆస్పత్రి వైద్యుల ఘనత**

**-వేసవిలో తక్కువ ఉప్పు..ఎక్కువ నీళ్లు తీసుకోవాలని సూచన**

హైదరాబాద్, మేజర్ న్యూస్: కేవలం 27% మాత్రమే కిడ్నీ పనితీరు ఉన్న ఓ వ్యక్తి మూత్ర పిండాల్లోంచి నగరంలో యూరాలజీ, నెఫ్రాలజీ సేవలకు ప్రసిద్ధిగాంచిన ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్యూ) వైద్య నిపుణులు ఏకంగా 418 రాళ్లను తొలగించారు. పైపెచ్చు ఇదంతా మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతిలో చేయడం మరో విశేషం. 60 సంవత్సరాల వయసున్న మహేష్ కిడ్నీలో అసాధారణ సంఖ్యలో రాళ్లు ఉండటంతో కిడ్నీ పనితీరు దారుణంగా దెబ్బతింది. ఆయనకు సంప్రదాయ శస్త్రచికిత్స కంటే మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతిలోనే శస్త్రచికిత్స చేయాలని డాక్టర్ కె.పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ గోపాల్ ఆర్. టక్, డాక్టర్ దినేష్ ఎం.ల నేతృత్వంలోని బృందం నిర్ణయించింది. అందుకోసం పెర్క్యుటేనియస్ నెఫ్రోలితోటమీ (పీసీఎన్ఎల్)ను ఎంచుకుంది. ఇందులో భాగంగా ప్రత్యేక పరికరాలతో చిన్న చిన్న రంధ్రాలు పెట్టారు. వాటిద్వారా కిడ్నీలోకి ఒక సూక్ష్మ కెమెరాను, లేజర్ ప్రోబ్లను పంపారు. ఆ కెమెరా చూపించిన దృశ్యాలతో కచ్చితంగా రాళ్లన్నింటినీ తొలగించగలిగారు. దీనివల్ల పెద్ద కోత అవసరం లేకపోవడంతో రోగికి నొప్పి అంతగా ఉండకపోవడంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.అసాధారణమైననైపుణ్యాలు ,కచ్చితత్వం



అవసరమైన ఈ ప్రొసీజర్కు దాదాపు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. మొత్తం వైద్యబృందం ప్రతి ఒక్క రాయినీ తొలగించి రోగికి ఊరట కల్పించింది. అద్భుతమైన ఇమేజింగ్ టెక్నాలజీతో పాటు అత్యాధునిక పరికరాలు ఈ మొత్తం ప్రక్రియలో కీలకపాత్ర పోషించాయి. దీంతో కిడ్నీ అతడి పనితీరు కూడా గణనీయంగా మెరుగుపడింది. ఇలా చిన్న రంధ్రం పెట్టి, దాని ద్వారానే మొత్తం 418 రాళ్లను తొలగించడం వైద్యపరమైన నైపుణ్యానికి ప్రతీక. మహేష్ అంతకుముందు ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆ తర్వాత ఏఐఎన్యూ వైద్యబృందం చేసిన ప్రయత్నాలతో ఆయనకు కలిగిన ఊరట రోగుల విషయంలో వైద్యులు ఎంత శ్రమమైనా ఓర్చగలరనడానికి నిదర్శనం. వేసవి కాలం రావడంతో ఈ సీజన్లో కిడ్నీల్లో రాళ్లు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంటుందని, అందువల్ల వీలైనంత వరకు ఉప్పు తక్కువగా, నీళ్లు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలని ఏఐఎన్యూ వైద్య నిపుణులు సూచించారు.

## బాలగంగాధరయ్య కథల సంపుటి 'బాబా లీలలు'ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఆర్.కే.ఫౌండేషన్ ఆధ్వర్యంలో రచయిత యం.బాలగంగాధరయ్య రచించిన 'బాబా లీలలు'కథల సంపుటిని సమాజసేవకుడు ,పారిశ్రామిక వేత్త చిల్లారాజశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. యం.ఆర్.చౌదరి, అలీఖాన్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. బహుగ్రంథకర్త, సహృదయుడు, మానవతావాది బాలగంగాధరయ్యఅని ముఖ్యఅతిథి చిల్లారాజశే ఖర్‌రెడ్డి అభినందించారు. డా.అక్కినేని నాగేశ్వరరావు స్మారక పురస్కారాన్ని ఈ సందర్భంగా బాలగంగాధర య్యకు ప్రదానం చేసి ఆత్మీయంగా సత్కరించారు. తెలుగు సాహిత్యంలో వరదలా తన సాహిత్యాని పరుగులు పెట్టిస్తున్న బాలగంగాధరయ్యను వక్తలు అభినందించారు.

## ఏఐడబ్ల్యూఏ అవార్డు అందుకున్న మళ్ళ సావిత్రి



ముషీరాబాద్/రవీంద్రబాద్,మేజర్‌న్యూస్ ః ఇంటర్‌నేషినల్ హ్యూమన్ రైట్స్ ఏఐడబ్ల్యూ 2023- (ఆల్ ఇండియా ఉమెన్ అచీవర్స్ అవార్డు)ఛేంజ్ మార్కెట్ ఇండియా విభాగంలో అవార్డును రాచకొండ పోలీస్ కమిషన్‌రేట్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛీఫ్ కోఆర్డినేటర్ (ఆర్‌కేఎస్‌సీ) మళ్ళ సావిత్రి కి ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. సైబర్ సెక్యురిటీ, డ్రగ్స్‌నిషేధం,బ్లడ్‌డోనేసన్స్,ర్యాగింగ్ నిషేధం తదితర సామాజిక చైతన్యకార్యక్రమాలతో రాచకొండ పోలీసు కమిషనరేట్‌తో కలసి పనిచేస్తున్నారు సావిత్రి. సామాజిక మార్పుకు ఈ ప్రోత్సాహకాలు స్ఫూర్తికి నిలుస్తాయని సావిత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# శుద్ధమైన నీటితో అనారోగ్య సమస్యలకు చెక్

**- చేవెళ్ల బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి**





హైదరాబాద్,మేజర్ న్యూస్: శుద్ధమైన నీటిని తాగడం వల్ల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో వరల్డ్ కినెక్ట్ కార్పొరేషన్ సీపీడబ్ల్యు ఫౌండేషన్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ వాటర్ ప్యూరిఫికేషన్ సెంటర్ను ఆయన ప్రారంభించి అనంతరం డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాచి, చల్లార్చిన నీటిని తాగడం మంచిదన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు కనీసం మూడు నాలుగు లీటర్ల నీరు తాగడం అవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, సర్పంచ్ ఎస్ సుహాసిని సత్యనారాయణ, ఉప సర్పంచ్ గుడికాడి గోపాల్, కందూరి శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ, గోపాల్, మల్లారెడ్డి, సార వెంకటేష్, చంద్ర శేఖర్, వెంకటేష్ గౌడ్, సురేష్ గౌడ్, శంకరయ్య, ముసిలయ్య, నర్సింలు గౌడ్, ప్రవీణ్, శ్రీధర్ ఇతర నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనానికి క్రీడలు దోహదం

**చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆరోగ్యకరమైన జీవన విధానానికి క్రీడలు దోహదపడతాయని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. వికారాబాదులో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది క్రీడల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. క్రీడలు క్రమశిక్షణను నేర్పుతాయన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంచుతాయని చెప్పారు. సామాజిక నిర్మాణంలో భాగంగా గ్రామాలలో రోడ్లు, లైట్లు వలే ఒక ఆట స్థలం కూడా ఉండాలన్నారు. గోధుమ గడ్డ గ్రామంలో క్రీడలు బాగా ఆడతారన్నారు. ఈ క్రీడలను గ్రామస్తులు ఆసక్తిగా చూస్తారన్నారు. దీంతో ఈ గ్రామం మనదే అన్న భావన అందరిలోనూ కలుగుతుందని తెలిపారు.జేకేఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఏడాదికి మూడు నాలుగు సార్లు క్రీడలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎంపీగా ఉన్నప్పుడు దాదావు ఐదు వందల టేబుల్ టెన్నిస్ టేబుల్స్ చాలా పాఠశాలలకు ఇచ్చానన్నారు. ఇరవై మూడు యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేశానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అందుకే ఇటీవల జరిగిన ఆసియన్ గేమ్స్‌లో వంద పతకాలు వచ్చాయన్నారు. గతంలో కేవలం ఐదు నుంచి పది పతకాలు మాత్రమే వచ్చేవన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘంనకు కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



భువనగిరి మేజర్న్యూస్ః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటివల రాష్ట్రంలోని 16 బీసీ కులాలకు సంబందించిన కార్పోరేషన్ల పట్ల ప్రకటించిన సందర్భంగా అందులో రాష్ట్రంలోని పద్మశాలిలకు ప్రత్యేక కార్పోరేషన్‌ను ప్రకటించనడం పట్ల జిల్లా పద్మశాలి సంఘం సభ్యులు హర్షం వెలబుచ్చినారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు స్దానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి యాదాద్రిభువనగిరి జిల్లా పద్మశాలి తరుపున ధన్యవాదంలు తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు, కార్యనిర్వహక అధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ, ప్రదాన కార్యదర్శి చింతకింద శ్రీధర్, కోశాదికారి శ్రీరామ్ సత్తయ్య, ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం, బింగి జంగయ్య, కార్యదర్శి కూరపాటి అంజయ్య, భువనగిరి పట్టణ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, కార్యనిర్వహక అధ్యక్షులు భువనగిరి వెంకట రమణ, జగదీష్, అందే దయాకర్, పులిపాటి సుదర్శన్, సత్యనారాయణ పాల్గోన్నారు.

**మోత్కూర్ :** పద్మశాలి కార్సోరేషన్ ఏర్పాటు చేయడంపై మోత్కూర్ పట్టణ పద్మశాలి




సంఘం చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వె ంకటనర్సు, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు పోచం భిక్షపతి, నాయకులు పొచం కన్నయ్య, రేగోటి ఉషారాణి, జెల్ల నాందేవ్, చింతకింది సోమరాజు, వేముల నారాయణ, లక్ష్మణ్, సత్యనారాయణ, సుజాత, వీరయ్య, రవీందర్, రాజారం, యాదగిరి, అంబదాసు, సోమయ్య, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి ఎద్దుల పందాల బహుమతుల ప్రధానోత్సవం




మేళ్లచెరువు మేజర్ న్యూస్ః సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రం నందు మహా శివరాత్రి జాతర సందర్భంగా ఐదవ(చివరి) రోజు సీనియర్స్ విభాగం రాష్ట్ర స్థాయి ఎద్దుల పందాల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి పాల్గొన్న మేళ్లచెరువు ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వరరావు, జెడ్పీటిసి పద్మ గోవింద రెడ్డి. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త పోషం నర్సిరెడ్డి బ్రదర్స్, దేవాలయ చైర్మన్ శంబిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగిశెట్టి సైదయ్య, ఇతర నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బహుమతులు ప్రధానం

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః గ్రామంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ఐరా రియాల్టీ పారిశ్రామికవేత్త పోశం నర్సిరెడ్డి, వీరారెడ్డి గారి ఆధ్వర్యంలో చివరి రోజు రెండు తెలుగు రాష్ట్రాల పురుషుల కబడ్డీ ఫైనల్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో



పాల్గొన్న అనంతరం గెలిచిన జట్లకు బహుమతులు ప్రధానం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మేళ్లచెరువు ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వరరావు ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ గోవింద రెడ్డి దేవాలయ కమిటీ చైర్మన్ శంబి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగిశెట్టి సైదయ్య, పోలీసులు అధికారులు, క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పురుషుల కబడ్డీ విజేతలు



మేళ్లచెరువు మేజర్ న్యూస్ః మహాశివరాత్రి జాతర సందర్భంగా మేళ్లచెరువు మండల కేంద్రంలో రెండు తెలుగు రాష్ట్రాల మెన్ సీనియర్ కబడ్డీ పోటీల టోర్నమెంట్ కన్వీనర్ పోశం వీరా రెడ్డి, ఐరా రియాల్టీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి కొనసాగుతున్న పురుషుల కబడ్డీ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధి స్థానాలలో ప్రథమ బహుమతిః వైజాగ్ జిల్లా ఆంధ్రప్రదేశ్ 1 లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతిః విజయనగరం జిల్లా ఆంధ్రప్రదేశ్ 75 వేలు, తృతీయ బహుమతిః సాయి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలంగాణా 50 వేలు, చతుర్ధి బహుమతిః ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ 35 వేల రూపాయలను గెలుపొందారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నలమాద పద్మావతి కోదాడ ఎమ్మెల్యే విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ లాంటి క్రీడాకారులు తయారు కావాలంటే గ్రామస్థాయి నుండి సాధ్యపడుతుంది కావున ప్రతి గ్రామం నుండి యువతను ప్రోత్సహించేందుకు మినీ స్టేడియంలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

# హనుమంతరావు సహకారం అభినందనీయం

## ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్, మేజర్న్యూస్ : దోరకుంట గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌడం హనుమంతరావు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. మంచి నీటి ట్యాంకర్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తాను ఇప్పటికే నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి, వరప్రసాద్ రెడ్డి, పత్తిపాక వెంకటేశ్వర్లు, పార సీతయ్య, తొండపు సతీష్, గద్దల వెంకటేశ్వర్లు, ఖలీల్, గురవయ్య పాల్గొన్నారు.




# ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి




శాలిగౌరారం మేజర్ న్యూస్ః విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని జిల్లా లయన్స్ క్లబ్ యూత్ చైర్ పర్సన్, మోటివేటర్ రేపాల మదన్ మోహన్, జిల్లా లయన్స్ క్లబ్ హంగర్ రిలీఫ్ చైర్ పర్సన్ కెవి ప్రసాద్ అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కస్తూరి బాయి గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్ధులకు పరీక్షల భయం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక క్రమ పద్దతిలో చదువుతూ, పౌష్టిక ఆహారం తీసుకుంటూ ఉపాధ్యాయులు చెప్పిన చిట్కాలను పాటించి పరీక్షలకు సంసిద్దత కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెషల్ ఆఫీసర్ ఉమారాణి, లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు దునక వెంకన్న, కోశాధికారి గుండ్ల రామ్మూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్న్యూస్ : అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృ‌ఎతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృ‌ఎద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృ‌ఎశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది.

అభివృ‌ఎద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు. అభివృ‌ఎద్ధి ఎవరికోసం, ఎందుకోసమనే ప్రశ్నలకు సరయిన జవాబు ఉండదు. దేశీయ పెట్టుబడిదారులకోసం, బహుళజాతి కంపెనీల కోసం అడవుల్ని నిర్మూలించడాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు. అడవుల్ని నరికివేసే క్రమాన ఎన్ని చెట్లను కోల్పోతారో, అన్ని చెట్లను ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారం కృ‌ఎత్రిమంగా మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అరణ్యమంటే కేవలం చెట్లు కాదు, పక్షులు, జంతువులు, నేల, అక్కడ నివసించే మానవులు... ఇంకా అపారమైన జీవవైవిధ్యం. వాటిని మరోచోట పున:ప్రతిష్టించడం సాధ్యం కాదు. యురేనియం కోసం నల్లమలని నాశనం చేస్తే మరోచోట దానిని అంతే సహజసిద్ధంగా నిర్మించగలరా? ఇవాళ దగ్ధమవుతున్న అరణ్యాల్ని మరల సృ‌ఎజించడం సాధ్యమా? ప్రకృ‌ఎతి ప్రసాదించిన అపురూప వరాలు అరణ్యాలు. మానవాళికి అవాసంగా, ఆసరాగా ఈ అరణ్యాల గొప్పతనాన్ని, వాటి సహజ సౌందర్యాన్ని.

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

## - ప్రభుత్వం విప్ ఆలేరు బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారు ఏ పార్టీ అయిన స్వంత పార్టీ అయిన సహించేదిలేదని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహశీల్దారు కార్యాలయంలో బుధవారం 58 మంది లబ్ధిదారులకు 59 జీవో కింద ఇండ్ల పట్టాలను ఆయన నేడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూమి ఆక్రమణల పై తహశీల్దారు సర్తైన విచారణ జరిపి చర్యలు తీసుకొవాలన్నారు. వారు ఏ పార్టీ వారైనా సహించేది లేదన్నారు. అదేవిధంగా20ఏళ్లుగా పట్టాల కోసం బాధపడుతున్న వారికి ఇప్పుడు పట్టాలు ఇవ్వడం చాలా సంతోషమన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఎన్నికల హడాహుడిలో జర్నలిస్టులకు ప్లాట్స్ ఇచ్చింది కానీ పోజిషన్ ఇవ్వలేకపోయిందని దీంతో వారి సమస్యలు పరిష్కరించి వారికి సరైన పొజిషన్ అందజేస్తామని తెలిపారు. దీంతో పాటు అలేరు నియోజక వర్గ వ్యాప్తంగా సుమారు 3500 నూతన ఇందిరమ్మ ఇళ్లను ఈ ప్రభుత్వం మొదటి విడతలో నిర్మాణం చేయించబోతుందని తెలిపారు. కొన్ని ఏళ్లుగా బాధలుపడుతున్న భూ సమస్యలను తహశీల్దార్ ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నారని తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలి

## - ఇటుకల దేవేందర్ మాదిగ



భువనగిరి మేజర్‌న్యూస్ః యాదాద్రిభువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలని కోరుతు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగా జిల్లా డీసీపీ రాజచంద్రకు వినతి పత్రంను ఇచ్చారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఇటీవల జిల్లా అట్రాసిటీ నమోద్ అయిన వెంటనే నిందుతులను ఆరెస్ట్ చేయడంలేదని,ఎఫ్ఐఆర్ అయిన వెంటనే ఆరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో దుబ్బ రామకృష్ణ మాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ పాల్గోన్నారు.

# భువనగిరిలో మోల్లమాంబ విగ్రహవిష్కరలో పాల్గోన్న ఎమ్మెల్యే



భువనగిరి మేజర్‌న్యూస్ః రామాయణాన్ని తెలుగులో రచించిన మోల్లమాంబ అభినందనీయురాలు అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. బుదవారం భువనగిరి పట్టణంలో ఆమె విగ్రహన్ని స్దానిక ఎమ్మెల్యే కుంభం మరియు ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ప్రజాపతితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఈమే మహిళ లోకాన్నికి ఆదర్శనీయురాలు అని కోనియాడినారు. 15వ శతాబ్దానికి చెందిన మహోన్నతమైన వ్యక్తి ఆ కాలంలో కవిత్వంపై శూద్ర కవిత్వంపై పూర్తిగా నిషేదం ఉన్న రామాయణాన్ని రచించిన ముళ్ళా మాంబ కాలం ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో స్దిర స్దాయిగా నిలిచిపోతుందని అన్నారు. భువనగిరి పట్టణంలోని కుమ్మరి వాడలో తన చేతుల మీదగా విగ్రహ ఆవిష్కరణ చేయడం తన ఆదృష్టం అని తెల్పారు. అందుకు తన వంతు సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెల్పారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,పిసిసి డెలిగెట్ తంగళ్ళపల్లి రవి కుమార్,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ పాల్గోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేస్తుంది

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుపై హర్షంవ్యక్తం

## హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి



హుజూర్ నగర్, మేజర్‌న్యూస్ : ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల న్నింటిని అమలు చేస్తుందని హుజుర్ నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్‌తో పాటు సహచర మంత్రుల చొరవతో తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుదవారం విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లోనే హామీ నెరవేర్చడం అభినందనీయమని, ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఎంతో మేలు జరుగుతుందని ఆర్యవైశ్య విద్యార్థులకు కార్పోరేషన్ ద్వారా విద్యకు, ఉపాధికి అవకాశాలు లభిస్తాయని హామీ నెరవేర్చిన ప్రభుత్వానికి ఆర్యవైశ్యులందరూ అండగా ఉంటామన్నారు.

# ముదిరాజులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

మోత్కూర్ మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం ముదిరాజ్ లకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రోఫేషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న బుధవారం హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ అలాగే ముదిరాజ్‌లకు చిరకాల కోరిక అయినటు వంటి బిసి-డి నుండి బిసి-ఎ కు మార్చాలని తెలిపారు. గతంలో వైస్సార్ ప్రభుత్వం ఇచ్చిన జివో నెం. 15 అమలు పర్చాలని అన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో ముదిరాజ్‌లు ముందు వరుసలో ఉండాలి అని తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో జిల్లా కార్యదర్శి మాదాసు నర్సింహా, ముద్దెరబోయిన కృష్ణ, దాసరి అర్వపల్లి, శంకరయ్య, మత్సగిరి, వెంకన్న, మాదాసు రాములు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ



బీబీనగర్,మేజర్,న్యూస్ః భువనగిరి ఎంఎన్‌ఆర్ గార్డెలో బుధవారం మండలంలోని అన్నంపట్ల గ్రామానికి చెందిన పర్వతం శ్రీశైలం కుమారుడి వివాహానికి భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి,మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వంశీ గౌడ్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్ అత్యవసర సమావేశంలో 41అంశాలు అమోదం

## - చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మరియు కమీషనర్ పి.రామాంజుల రెడ్డి ఆద్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా 41 అంశాలకు సంబందించి ,చర్చించి ఏకగ్రీవంగా అమోదించారు. ఈ సందర్బంగా చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాటలాడుతు రాబోయేది వేసవి కాలం కావడంతో మున్సిపాల్ పరిదిలోని 35 వార్డులలోని ప్రజలకు మంచి నీటి ఎద్దడి రాకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం వార్డులకు సంబందించిన ప్రజాప్రతినిధులు తమ తమ వార్డులలో నెలకోన్న సమస్యలను పరిష్కరించాలని,అందుకు తగిన సలహలను, సూచనలను తెల్పారు. ఆనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా గైరవ మహిళ సభ్యులను చైర్మన్ శాలువాలతో పాటు పూలమాలతో ఘనంగా సన్మానించారు. అందరికి శూభాకాంక్షలు తెల్పారు.

# "పోలిశేట్టి ఫౌండేషన్" ఆద్వర్యంలో ఆర్దిక సహాయం

## - పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి మున్సిపాల్ 1వ వార్డుకు చెందిన కాంగ్రేస్ సీనియర్ నాయకులు పాలడుగు నర్సింహ్మా ఆకస్మీకంగా చనిపోవడంతో విషయం తెలుసుకున్న "పోలిశేట్టి ఫౌండేషన్" అధినేత, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్ స్వయంగా పోయి, అట్టి కుటుంబ సభ్యులను పరామార్శించి, తన ఫౌండేషన్ ద్వా రూ॥10వేల ఆర్దిక సహాయంను అందించారు. రాబోయో రోజులలో కుటుంబానికి అండా ఉంటానని భరసో కల్పించారు. ఈ కార్యక్రమములో పోకల యాదగిరి, బాలకృష్ణ, ముత్యాలు, నరేష్,సతీష్,బాలు,లింగం తదితరులు పాల్గోన్నారు.